RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 31 మంగళవారం సంపుటి : 28 సంచిక : 305



## ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

2లో

# భూ బకాసురుల



## లిస్ట్ తయారు చేయండి

- ల్యాండ్ గ్రాబింగ్ చేసిన వారిని ఎట్టి పరిస్థితులలో వదిలేది లేదు
- తహసీల్దార్ కు ఆదేశాలు ఇచ్చిన ఎమ్మెల్యే కందుల



2లో



## భూకబ్జా దారులను కఠినంగా అణిచివేస్తాం

- శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి





అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 30):
మండలం లోని నికరంపల్లి గ్రామం లో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి

2లో

## అధ్యక్షా...!

## వై. పాలెం లో ఏం జరుగుతుంది..?

- రూపాయి బియ్యం కొల్లగొడుతున్న కొక్కులు ఎవరు?
- ఔరా..! వారు వీరు ఏకమయ్యారంట...!!
- పోర్టులలో దొరుకుతున్న బియ్యం వై.పాలెంవా?






అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 30):

నియోజకవర్గం మొదటి నుండి రాష్ట్రస్థాయి లోనే పేరు మాత్రం బాగానే సంపాదించుకుంది. అవినీతి అక్రమాలకు అక్రమ వ్యాపారాలకు నిదర్శనంగా మారింది. రాష్ట్రంలో ఎక్కడ ఇటువంటి అవినీతి కార్యక్రమాలు జరిగిన మొట్ట మొదటిగా వినపడే పేరు ఎర్రగొండపాలెం మాత్రమే. అందుకు తగినట్లుగానే స్థానికంగా ఉన్న నాయకులు బాధ్యతలు స్వీకరించిన అధికారులు సైతం తిల పాపం తల పిడికెడు అన్న రీతిలో వారి బాధ్యతలను నిర్వహిస్తూనే ఉన్నారు. గతంలో సైతం నియోజకవర్గంలో లక్షలాది రూపాయల మరుగుదొడ్ల కుంభ కోణాలకు తెర లేపిన అధికారి ఒకరు, కోట్లాది రూపాయల నిధుల దుర్వినియోగం మరొకరు, పలుమార్లు సస్పెండ్ అయిన ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, అక్రమ వ్యాపారాలకు తెరతీసిన సబ్ రిజిస్ట్రర్లు, తహసిల్దార్లు, భూ కుంభకోణాలు చివరకు భూతగాదా విషయంలో హత్య రాజకీయాలు ఒకటేమిటి ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పలు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం అన్ని సర్దుమనిగే వేళ ప్రస్తుత ప్రభుత్వంలో రేషన్ పరేషాన్ విషయం మూడు పువ్వులు ఆరు కాయలు వలె మారింది. వ్యాపారాలు నిర్వహిస్తున్న ప్రస్తుత రెండవ తరగతి నాయకులు గతంలో బియ్యం కుంభకోణంలో హవా చాటిన ఒక పార్టీ నాయకులు సైతం ప్రస్తుత అధికార పార్టీతో కుమ్మక్కై రూపాయిపై 36 రూపాయలు సంపాదిస్తున్నారనే వార్తలు నియోజకవర్గంలో వినిపిస్తున్నాయి. ఎర్రగొండపాలెం ఎస్సీ నియోజకవర్గమైన కూడా గత నాయకులు అక్రమాలకు అవినీతికి పాల్పడితే అదే అడుగుజాడలలో ప్రస్తుతం బాధ్యతలు స్వీకరించిన ద్వితీయ శ్రేణి నాయకులతో పాటు అధికార, ప్రతిపక్ష నాయకులు సైతం ముడుపులు చెల్లించుకుని మరి అక్రమ వ్యాపారాలకు తరలించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల కాలంలోనే పలుచోట్ల రేషన్ అవకతవకలు జరిగి ఉన్నాయి. జిల్లాలో జరుగుతున్న అవకతవకలకు మూలం ఎర్రగొండపాలెం అంటూ రాష్ట్ర అధిష్టానం సైతం గుర్తించింది అంటే నియోజకవర్గంలో గత పాలకులు చేపట్టిన అవినీతి పోర్టులను దాటి వెళుతుంది అనే రీతిలో గుర్తించి ఎర్రగొండపాలెం నియోజకవర్గానికి రాష్ట్రస్థాయిలని అక్రమ వ్యాపారాలకు నిలయంగా మారిందన్న గుర్తింపు లభించింది. ఎక్కడ రేషన్ బియ్యం ఎటువంటి అవినీతి కార్యక్రమాలు జరిగిన స్థానికంగా ఉన్న నాయకులు అధికారుల తోడ్పాటు తగినట్లుగానే అక్రమ వ్యాపారాలు యదేచ్ఛగా నియోజకవర్గం నుండి

2లో

## ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 30): ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అధికారులకు సూచించారు. కొమరోలు మండల అభివృద్ధి కార్యాలయంలో సోమవారం జరిగిన సర్వసభ సమావేశానికి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో కొమరోలు మండలంలోని వివిధ సమస్యల పై సంబంధిత శాఖ అధికారులతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి చర్చించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, శానిటేషన్, రైతుల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని అలానే ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకుతగినన్ని టాయిలెట్లు లేవని ఎమ్మెల్యే దృష్టికి రావడంతో సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో సమస్యల పరిష్కారానికై తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని, అధికారులు కూడా ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ భాగ్యలక్ష్మి,మండలంలోని అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు, ఎంపీపీ అమూల్య, ఎంపిటిసిలు, సర్పంచ్ లు పాల్గొన్నారు.

## భూ బకాసురుల లిస్ట్ తయారు చేయండి

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,తర్లుపాడు (డిసెంబర్ 30): ల్యాండ్ గ్రాబింగ్ చేసిన వారిని ఎట్టి పరిస్థితులలో వదిలేది లేదని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులలో భాగంగా తర్లుపాడు మండలం సీతానాగులవరం గ్రామం లో సోమవారం గ్రామ సచివాలయం వద్ద తహసీల్దార్ యు. విజయ భాస్కర్ అధ్యక్షతన రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవిన్యూ సదస్సుకు ముఖ్య అతిథులుగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పాల్గొని ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ తర్లుపాడు మండలం లో భూ ఆక్రమణదారులు ఎక్కువగా ఉన్నారని ఎంత మంది ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ పరిధిలోకి వస్తారో వారి చిట్టా అంతా తీసి అటువంటి వారి లిస్ట్ రెవిన్యూ సదస్సు లు అయి పోయాక భూ కబ్జా దారుల పై ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అమలు చేయాలని తహసీల్దార్ యు విజయ భాస్కర్ కు ఆదేశాలు జారి చేసారు. ఇలాంటి వారి కోసం బాధితుల పక్షాన నిలబడేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇలాంటి భూ కబ్జాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, బాధితుల పక్షాన ఎప్పుడు అండగా ఉంటానని కందుల నారాయణ రెడ్డి తెలిపారు. ఇలాంటి భూ ఆక్రమాలు పునరావృతం కాకుండా ఈ ప్రభుత్వం లో కఠినముగా వ్యవవహరించాలని తహసీల్దార్ కు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచించారు. మండలం లో రికార్డ్ టాంపరింగ్ కు గురి అయ్యిందని, తహసీల్దార్ యు విజయ భాస్కర్ తన దృష్టికి తీసుకు వచ్చారు అని ఇలాంటి అవినీతికి పాల్పడిన ఎవరినైనా విడిచి పెట్టేది లేదని వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని అన్నారు. సీతానాగులవరం గ్రామంలో నీటి సమస్య ఉందని గ్రామస్థులు తెలుపగా వెంటనే పంచాయితీ నిధులతో గ్రామం లో వీధి దీపాలు నీటి సమస్యలు పరిష్కారం చూపాలని పంచాయితీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సురేష్, విఆర్ఓ ఆది నారాయణ, పంచాయితీ కార్యదర్శి గీత, సచివాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, టీడీపీ నాయకులు మాలపాటి వెంకటరెడ్డి, పుచ్చనూతల గోపినాథ్, మేకల వెంకట్, నంబూల లక్ష్మయ్య, కుందురు కాశిరెడ్డి, బోగినేని చిరంజీవి, శ్యాం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పంతులు

మెస్

ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## అధ్యక్ష ...! వై. పాలెం లో ఏం జరుగుతుంది..?

మొదటి పేజీ తరువాయి

పారంభ మవుతున్నాయి. రేషన్ పరేషాన్ మాత్రం దశాబ్దాలుగా జరుగుతున్న కూడా ప్రస్తుత వ్యాపారంలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి స్థానిక అధికారులు ఇతరులు బియ్యం వ్యాపారాలు చేయవద్దంటూ కొందరు అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో గతంలో వ్యాపారాలు చేసినవారు ప్రస్తుతం వ్యాపారాలు నిర్వహిస్తున్న వారితో కుమ్మక్కై తమ వ్యాపారాలను చేపడుతున్నారు. మొత్తం మీద ఎర్రగొండపాలెంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా 1 రూపాయ 36 రూపాయల వలే మారింది. అందుకు తగిన విధంగా స్థానికం గా వున్న ప్రధాన స్టేటస్ వున్న నాయకులు హామీ తో యదేచ్ఛగా వ్యాపారం చేస్తున్నారు. ఒక మారు యర్రగొండపాలెం నియోజకవర్గం లో జరుగుతున్న రేషన్ విషయం ప్రభుత్వం ఆరా తీస్తే పేదల కు న్యాయం జరుగుతుంది.

## భూకబ్జా దారులను కఠినంగా అణిచివేస్తాం

మొదటి పేజీ తరువాయి

పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో వైసీపీ నాయకులు పలుగ్రామాలలో, పట్టణంలో విచ్చలవిడిగా భూ ఆక్రమణలకు పాల్పడ్డా రన్నారు. ఈ భూ కబ్జాదారులను అణిచివేయడానికి తెలుగుదేశం ప్రభుత్వం దేశం మొత్తం మీద కఠినమైన ల్యాండ్ గ్రాబింగ్ చట్టం తీసుకు వచ్చిందని ఈ చట్టంతో భూ కబ్జాదారులను కఠినంగా అణిచివేస్తామని అన్నారు.వైసీపీ నాయకులు చివరకు మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి భూములు కూడా ఆక్రమించారని వాటిని కూడా త్వరలోనే స్వాధీనం చేసుకొనిదేవస్థానానికి అప్పగిస్తామని అన్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీలలో కొన్ని అదే రోజు పరిష్కారం చూపిస్తామని, మిగతా అర్జీలకు 45 రోజులలో పరిష్కారం అవుతాయని అన్నారు. వైసిపి ప్రభుత్వం పది సార్లు కరెంటు చార్జీలు పెంచారని దాదాపు 1.29 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం ప్రజలపై మోపారని దొంగే దొంగ అన్నట్లుగా ఇప్పుడు ధర్నాలు చేయడం ఏంటని వైసిపి నాయకులను ప్రశ్నించారు. వచ్చే రెండు సంవత్సరములలో తమ ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించి రైతులు కళ్ళల్లో ఆనందం చూస్తామని అన్నారు. మార్కాపురం ప్రత్యేక జిల్లాత్వరలోనే సాకారం అవుతుందని తద్వారా మార్కాపురం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న రైతుల పొలాలకు మంచి ధర వస్తుందని అన్నారు. అబద్ధాలు ఆడడం, స్కాములు ద్వారా ప్రజలను దోచుకోవడం వైసిపి నాయకుల వంతని, అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా తెలుగుదేశం ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఇప్పటికైనా ప్రజలు ఏది మంచి పాలనో గుర్తు ఎరగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో తహశీల్దార్ చిరంజీవి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం కార్యనిర్వహణాధికారి గొలమారు శ్రీనివాసరెడ్డి, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ సర్పంచ్ సుబ్బారెడ్డి టిడిపి నాయకులు మొద్దు వెంకటరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి అమ్మవారికి విశేష అభిషేకాలు



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 30):

పట్టణంలోని శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి ఆలయంలో వెలసి యున్న జ్ఞాన సరస్వతి అమ్మవారికి మూలా నక్షత్రం సందర్భంగా వేకువ జామున ఆలయ అర్చకుడు ప్రకాష్ స్వామి అమ్మవారికి విశేష అభిషేకాలు, పూలమాలలతో అమ్మవారిని విశేషంగా అలంకరించారు. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలనుఆలయ కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవ రెడ్డి,సిబ్బంది పర్యవేక్షించారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# అంగన్వాడీ కేంద్రం ముందు మురికి గుంత





అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 30):

మండలం లోని తిప్పాయపాలెం గ్రామంలో మురుగు నీటితో స్థానికులు అవస్థలు పడుతున్నారు. అంగన్వాడి పాఠశాల ఎదుటనే మురుగు గుంత ఉండటం తో చిన్నారులకు సైతం ఇబ్బందులు తప్పడం లేదు.కొన్ని రోజులుగా వర్షాలు పడడ ం,అలాగే ట్యాంకర్ల నీరు అక్కడ నిలబడడం తో ఆ మురికి వాసనకి ముక్కులు మూసుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తుంది. అక్కడే దోమలు నివసించడం తో వాటి వల నఅనారోగ్యానికి గురవుతున్నారని అంగన్వాడి స్కూల్ పిల్లల తల్లిదండ్రులు అంగ న్వాడీ స్కూలుకు పంపించాలంటే బెంబేలు ఎత్తుతున్నారని గ్రామస్తులు వాపోతున్నా రు. ఆ గుంతని పూడ్చి చిన్న పిల్లలు ఇబ్బందులకు గురి కాకుండా, అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 30):

మార్కాపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ హాలులో సోమ వారం ఒంగోలు స్మార్ట్ విజన్ వైద్యశాల సౌజన్యంతో కన్ను, చెవి, షుగర్ కు సంబం ధించి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 6 వ అదనపు జిల్లా జడ్జి ఎం శుభవాణి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. న్యా యమూర్తుల చేతుల మీదుగా ప్రజలకు డైరీలు క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ కా ర్యక్రమంలో న్యాయమూర్తులు ఎం శుభవాణి, దేవేంద్రారెడ్డి, జై కిషోర్ కుమార్, ఎ ం బాలాజీ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూపని కాశయ్య, ప్రధాన కార్యదర్శి వై అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు యు రవీంద్రనాథ్, స్టాలిన్, చౌడేశ్వరరావు, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

## - సిపిఎం, సిపిఐ ప్రజా సంఘాల డిమాండ్




అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 30):

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించేలా మాట్లాడిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, తన పదవికి రాజీనామా చేయాలని కోరుతూ సిపిఎం, సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని స్థానిక కోర్టు సెంటర్ లో సోమవారం రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జి ల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి సోమయ్య, సిపిఐ ఏరియా కార్యదర్శి అందె నాసరయ్య లు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ అవమానిస్తూ మాట్లాడటాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. భారత రాజ్యాంగ నిర్మాతను అవమా నించడం అంటే రాజ్యాంగాన్ని అవమానించడమేనని వారు అన్నారు. దేశానికి మనువాద,మతోన్మాద భావజాలాన్ని తలకెక్కించుకొని, బిజెపి దాని అనుయాయులు హింసను రెచ్చగొట్టే విధంగా, కుల మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రజలను రెచ్చగొట్టే చర్యలను వారు ఖండించారు. భారత రాజ్యాంగాన్ని అమలు పరుస్తానని ప్రమాణ స్వీకారం చేసి గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా, వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న అమిత్ షా పట్ల ప్రధాని మోడీ నోరు మెదపకుండా వెనుకే సుకుని రావటం దుర్మార్గమని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్ధంగా వ్యవహరిస్తున్న అమిత్ షా రాజ్యాంగ బద్ధంగా లభించిన కేంద్ర హోంశాఖ పదవి నుంచి వెంటనే తప్పు కోవాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో దళిత, గిరిజన, మైనార్టీలు, మహిళలపై దుర్మార్గమైన దాడులు,అవమానా లు జరుగుతున్న మోడీ ప్రభుత్వం ఏమాత్రం నోరు మెదపటం లేదని వారన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా స్వా తంత్ర కాలం నుండి ప్రజల సంపద అయిన జాతి సంపదను, ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. ప్రజ ల నుంచి వస్తున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు ప్రజల మధ్య వైశమ్యాలను రెచ్చగొట్టడాన్ని వారు ఖండించారు. రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కేంద్ర హోం శాఖమంత్రి అమిషా వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ మండల కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు ఎస్కె అబ్దుల్ రజాక్ , సిపిఎం జిల్లా నాయకులు డి శీను, సిపిఐ ఎంఎల్ నాయకులు వెంకటరెడ్డి ఇతర ప్రజాసంఘాల నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పి రూబెన్, జవాజి రాజు, కాశయ్య, జె నాగరాజు, న న్నేసా, మల్లికార్జున, జె నాగయ్య, సిపిఐ నాయకులు కాశయ్య ఎంపీజే నాయకులు మీరావలి,పాల్గొన్నారు.

# నేటి తో పంటల భీమా పథకం తుది గడువు



## - ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 30): మండలంలోని వేములకోట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు క్షేత్రస్థాయి పర్యటన చేసిన రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించడం జరిగింది. రైతుసేవా కేంద్రం సిబ్బంది పంటలను ఈ- పంట యందు నమోదు చేయడాన్ని ఆయన పరిశీలించడం జరిగింది. రబీ 2024-25 సీజన్ యందు రైతులు సాగు చేసిన ప్రతీ పంటను రైతుసేవా కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేపించుకోవాలని తెలిపారు. మినుము, మిరప, మొక్కజొన్న, జొన్న, శనగ, వరి పంటలకు (ప్రధానమంత్రి ఫసల్ భీ మా యోజన పథకం) పంటల భీమా పథకం తుదిగడువు డిసెంబర్31 గా ప్రభుత్వం నిర్ణయించిందని,కావున రైతులు మీ సేవాల ద్వారా గాని, సి.యస్.సి సెంటర్ల ద్వారా గాని పంటల భీమాకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములకోట వీ.ఏ.ఏ మల్లి కార్జున్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక భద్రత .. సైబర్ నేరాల పట్ల అప్రమత్తత ఆవశ్యకం



### - ఆచార్య డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 30): భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థి దశ నుండే ఆర్థిక పరిపుష్టి చేసుకునే దిశగా ఆలోచించి అడుగులు వేస్తే ఆర్థిక భద్రత పటిష్టంగా ఉంటుందని గుంటూరు టీజేపిఎస్ పీజీ కళాశాల ఆచార్యులు డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక శ్రీ సాధన డిగ్రీ కళాశాలలో సోమవారం ఉదయం డిగ్రీ బీకాం, బీఎస్సీ విద్యార్థులకు జరిగిన స్మార్ట్ ఇన్వెస్టర్ ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఎస్.శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మొబైల్ ఫోన్ సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా వినియోగిస్తున్న ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు ఆర్థిక పెట్టుబడులను ఆశించే సంస్థల గురించి పూర్తిగా తెలుసుకోవడం లో ధనం ఏ విధంగా అభివృద్ధి చేసుకోవచ్చు అని అంశంపై అవగాహన ఏర్పడుతుందని తద్వారా భవిష్యత్తులో ఏ విధమైన పేదరికం మనకు దరిచేరవు అని డాక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పెద్ద స్థాయిలో ప్రజల నుండి పెట్టుబడులు స్వీకరిస్తూ ప్రజలను భాగస్వాములుగా చేసుకుంటూ వారి ఆర్థిక వృద్ధికి సహకరిస్తున్న పలు ప్రఖ్యాతిగాంచిన సంస్థల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమ అధ్యక్షులు డా. కప్పగంతుల మధుసూదన్ మాట్లాడుతూ చదువుతోపాటు ఆర్థిక లావాదేవీలను పెట్టుబడులపై పూర్తి అవగాహన ను విద్యార్థులు పొందాలని అదే క్రమంలో సైబర్ మోసాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి శ్రీధర్ కుమార్, క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ విభాగం సమన్వయకర్త కే పవన్ కుమార్, పరిశోధన విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శేషు కుమార్, కళాశాల ఇన్చార్జి డాక్టర్ పి ఆర్ కె ప్రసాద్ లు బిసిఈడి సమన్వయకర్త ఎంవి రాఘవేంద్ర, కంప్యూటర్ సైన్స్ ఉపన్యాసకులు ఈ సిహెచ్ మురళి, కామర్స్ హెచ్ ఓ డి పి.బాబు ఉపన్యాసకులు ఓ ఏడుకొండలు, కెమిస్ట్రీ విభాగాధిపతి పి శ్రీధర్ ఉపన్యాసకులు కే సాయి లు పాల్గొన్నారు. ఆర్థిక వ్యవహారాలకు కట్టుదిట్టంగా నిర్వహించే మార్గాలను అన్వేషించి విద్యార్థులకు తెలిపిన డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు ను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు సన్మానించారు.




## మండల ప్రజలకు ... పోలీసు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - ఎస్సై పి చౌడయ్య

అగ్ని న్యూస్,ఎర్రగొండపాలెం (డిసెంబర్ 30): నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అసాంఘిక, అనుచిత, అనుమతులు లేని కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పి చౌడయ్య తెలిపారు. ప్రజలందరూ బాధ్యతాయుతంగా బంధుమిత్రులతో కలసి ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని, ఈ నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సరికొత్త విజయాలను అందుకొని అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆకాంక్షిస్తూ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.న్యూ ఇయర్ వేడుకలు జరుపు కొనుటకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో బహిరంగ ప్రదేశాలు,రోడ్డు కూడళ్ళలో గుమి గూడటం, బహిరంగంగా పార్టీలు, పెద్ద పెద్ద ధ్వనులతో లోడ్ స్పీకర్లు/డీజే లు పెట్టి ప్రజాశాంతికి, ప్రజా క్రమానికి భంగం కల్గించరాదని హాస్పిటల్స్, వృద్ధాశ్రమాలు, ఇతర సున్నితమైన ప్రాంతాల్లో పెద్ద పెద్ద లౌడ్ స్పీకర్లు డీజేలు పెట్టరాదనీ హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసేసి అధిక శబ్దాలతో ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, బైక్, కార్ రేసింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సంబరాల పేరుతో రౌడీయిజం చేసినా, దురుసుగా ప్రవర్తించినా, బహిరంగ ప్రదేశాల్లో జన నివాస/సంచార ప్రదేశాల్లో మద్యం సేవించినా, మద్యం మత్తులో డ్రైవ్ చేసినా, ప్రజా రవాణాకు అడ్డంకులు సృష్టించేలా వాహనాలు నడిపినా ఉపేక్షించేది లేదనీ తెలిపారు.వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లు,దాబాలు ఇతర అవుట్ లెట్లు వ్యాపార సముదాయాలను నిర్దేశిత సమయాల్లో మూసివేయాలి లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, డ్రంక్ & డ్రైవ్ పై ప్రత్యేక దృష్టి చేపట్టామని, అధిక మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి వారి వాహనాలు సీజ్ చేయటం జరుగుతుందనీ తెలిపారు.పోలీసు స్టేషన్ల పరిధిలో డిసెంబర్ 31వ తేది సాయంత్రం నుండి అన్ని ముఖ్య కూడళ్ళలో పోలీస్ పికెట్స్, నైట్ గస్తీ బృందాలను వుంచి నూతన సంవత్సర వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూసేలా నిరంతర పోలీసు నిఘా ఉంటుందని,డ్రంక్ & డ్రైవ్ పై ప్రత్యేక దృష్టి చేపట్టి వాహనాలు తనిఖీలు చేపట్టడం జరుగుతుంది. కావున ప్రజలు గమనించి స్థానిక పోలీసులకు సహకరించాలని, ఎవరైనా మితిమీరి ప్రజా జీవనానికి, శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా కఠిన చర్యలు తీసుకోబడతాయనీ ఎస్సై తెలిపారు.



## ప్రభుత్వానికి ఫెంగల్ పంట నష్ట నివేదిక

అగ్ని న్యూస్,కొమరోలు (డిసెంబర్ 30): మండలంలో రబీ 2024-25 లో ఫెంగల్ తుఫాన్ వలన నష్టపోయిన 2957 మంది శనగ వేసిన రైతులు 2220.97 హెక్టర్లు, రూ. 2,22,09,700, 124 మంది మినుము వేసిన రైతులు 64.68 హెక్టార్లు రూ.6,46,800 వివరాలు నమోదు చేసి నష్ట పరిహారం కొరకు జిల్లా అధికారులకు నివేదిక పంపినట్లు మండల వ్యవసాయాధికారి, కొమరోలు కె. రాజశ్రీ తెలిపారు.



## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

### - మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి

అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 30):

రైతు సంఘం సమైక్య అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రామ భూపాల్ రెడ్డి అకాల వర్షాలతో నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలలో అకాల వర్షాలు అన్ని రకాల పంటలు వేసిన రైతులను నిండా ముంచాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అప్పు చేసి మరి వ్యవసాయం చేస్తున్న రైతన్నలు అకాల వర్షాలతో కుదేలవుతున్నారని కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


## అల్లినగరం ఉన్నత పాఠశాల లో ఆకట్టుకున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శన



అగ్ని న్యూస్,కొమరోలు (డిసెంబర్ 30):

మండలం లోని అల్లినగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి పర్యవేక్షణ లో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన సైన్స్ ఉపాధ్యాయులు నలకుర్తి వెంకటనారాయణ, గుడిపల్లి ప్రకాష్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన పలు ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తాము తయారు చేసిన ప్రదర్శనల గురించి విద్యార్థులు చక్కగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నెలకుర్తి వెంకట నారాయణ మాట్లాడుతూ ఇలాంటి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన వల్ల విద్యార్థులలో పలు అంశాల పై నైపుణ్యత సృజనాత్మకత ఆలోచన కలుగుతుందని, సోమవారం పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన ప్రదర్శనలు మంగళవారం రోజు మండల స్థాయిలో నిర్వహించే ప్రదర్శనలో పాల్గొనవలసి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ వి నారాయణ, జి ప్రకాష్ రావు కొత్తపల్లి సుజాత శివరాం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం




అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 30):

పట్టణం నందలి ఫీడర్లో అత్యవసర మరమ్మత్తుల కారణంగా మంగళవారం ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందనీ విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఆర్ టి సి డిపో ఏరియా , జవహర్ నగర్ కాలనీ , కాలేజీ రోడ్డు, తూర్పు వీధి ఏరియా ల లో విద్యుత్ అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామనీ,విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని వారు కోరారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షునిగా కిరణ్



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 30) :

డివిజన్ ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా విడుదల కిరణ్ ఎంపికయ్యారు. కంభం తహసిల్దార్ గా పనిచేస్తున్న కిరణ్, గత కొన్ని సంవత్సరాలుగా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే కార్యదర్శిగా ఖలీల్ ఇబ్రహీం ఎంపికయ్యారు. పెద్దారవీడు డిప్యూటీ తహశీల్దార్ గా పని చేస్తున్న ఇబ్రహీం కమిటీలో దశాబ్దాలుగా సేవలందిస్తున్నారు. కోశాధికారిగా ఎర్రగొండపాలెం ఎలక్షన్ డీటీ గా వ్యవహరిస్తున్న ఎస్ చంద్రశేఖర రావు ని ఎన్నుకున్నారు. ఈయన కూడా దశాబ్ద కాలంగా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు.అసోసియేట్ ప్రెసిడెంట్ గా జితేందర్ కుమార్,అలాగే ఉపాధ్యక్షులుగా ఎస్వీ సుబ్బారావు,నాయబ్ హుస్సేన్,షేక్ పర్వీన్ లను ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా ప్రసాద్, రామకృష్ణ, జానీ బాష లను, ఈసీ మెంబర్ లుగా భారతి బాయి, సాలమ్మ లనుఎన్నుకున్నట్లు రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు తెలియజేశారు. నూతన కమిటీ బాధ్యులను, రెవిన్యూ ఉద్యోగులు అభినందించారు.

# కేంద్రం కంట్రోల్‌లో 'ఉపాధి'



- రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం పనుల మంజూరు, పర్యవేక్షణకే పరిమితం
- ఇకపై అన్నీ కేంద్రం ద్వారానే.. ఏడు రాష్ట్రాల్లో పైలెట్ ప్రాజెక్టుకు శ్రీకారం

(అగ్ని ప్రతినిధి, న్యూఢిల్లీ)

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలును ఇకపై పూర్తిగా తన చేతుల్లోకి తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఏ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం కింద పనులు జరిగినా వాటికి సంబంధించిన అన్ని రకాల చెల్లింపులను నేరుగా కేంద్రమే ఆయా వ్యక్తులకు, సంస్థలకు చెల్లించే ప్రక్రియకు శ్రీకారం చుడుతోంది. తొలుత ఏడు రాష్ట్రాల్లో పైలెట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేయాలని నిర్ణయించింది. నూతన విధానం అమలులోకి వస్తే ఉపాధి హామీ పథకం బిల్లుల చెల్లింపులో ఇక రాష్ట్రాల పాత్ర నామమాత్రం కానుంది.రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం పనుల మంజూరు, పర్యవేక్షణకే పరిమితం కావాల్సి ఉంటుంది. ఉపాధి హామీ చట్టం నిబంధనల ప్రకారం పథకం అమలుకు రాష్ట్రాలు చేసే ఖర్చులో కనీసం 60 శాతం (ఏడాదిలో రూ.వంద కోట్లు ఖర్చు చేస్తే అందులో కనీసం రూ.60 కోట్లు) కూలీలకు వేతనాల రూపంలో చెల్లించేందుకు వ్యయం చేయాల్సి ఉంటుంది. ఉపాధి హామీ కింద రాష్ట్రం వాటాగా చెల్లించాల్సిన నిధులను ఎప్పటికప్పుడు ఉమ్మడి ఖాతాలో జమ చేయాల్సి ఉంటుంది. కూలీల వేతనాలు, మెటీరియల్ నిధులను రెండు వేర్వేరు కేటగిరీలుగా వర్గీకరించి 2006లో ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది.

### మెటీరియల్ కేటగిరీ నిధులు కూడా...

ఉపాధి హామీ పథకం కింద ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు దారి మళ్లించడంతోపాటు పలుచోట్ల అవినీతి చోటు చేసుకుంటోందన్న ఆరోపణల నేపథ్యంలో ఏడేళ్ల కిందట 2017-18లో కూలీలకు చెల్లించాల్సిన వేతనాలను వారి బ్యాంకు ఖాతాలకు కేంద్రమే నేరుగా చెల్లించే విధానాన్ని అమలులోకి తెచ్చింది. రాష్ట్రాల వారీగా కూలీల ద్వారా జరిగిన పనులకు అయ్యే మొత్తంలో గరిష్టంగా 40 శాతం మెటీరియల్ నిధులను కేంద్రం రాష్ట్రాలకు విడుదల చేస్తూ వస్తోంది. ఆయా నిధులతో రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల్లో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపడుతున్నాయి. ఇక మీదట మెటీరియల్ కేటగిరీ నిధులను కూడా రాష్ట్రాలకు ఇవ్వకుండా కేంద్రమే నేరుగా చెల్లించే విధానాన్ని తీసుకురానుంది.




RK అగ్నిన్యూస్ The Power Of Truth

31 మంగళవారం , డిసెంబర్ 2024

# పిల్లల మానసిక వికాసానికి బాలసాహిత్యం ఎంతో అవసరం

- డీఆర్డీఓ చైర్మన్ సతీష్ రెడ్డి





(అగ్ని ప్రతినిధి,విజయవాడ, మార్కాపురం )

పిల్లల మానసిక, శారీరక వికాసానికి బాల సాహిత్యం చక్కగా ఉపయోగపడుతుందని, రచయితలు ఆ రకమైన సాహిత్యానికి కృషి చేయడం ద్వారా బాలల్లో తెలుగు భాష పట్ల అభిమానం , అనురక్తి కలగ చేయాలని డిఆర్డీఓ చైర్మన్ సతీష్ రెడ్డి అభిలషించారు. కాకరపర్తి భావ నారాయణ కాలేజీ , విజయవాడలో జరుగుతున్న 6 వ ప్రపంచ తెలుగు మహాసభలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాలుర ఉన్నత పాఠశాల, మార్కాపురం గణిత ఉపాధ్యాయులు కాళంరాజు వేణుగోపాల్ రచించిన బొండు మల్లెలు బాలగేయాలు పుస్తకావిష్కరణ సందర్భంగా ఆయనతో పాటు తెలుగు భాషా సంఘం మాజీ అధ్యక్షులు, ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు గౌరవాధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్ పాల్గొని రచయితలను అభినందించారు.బాల సాహిత్యం జీవితాలను మరియు ప్రపంచాలను విమర్శనాత్మకంగా పునర్నిర్మించడానికి ఒక మాధ్యమంగా మరియు ఎంతో విలువైనదిగా పరిగణించబడుతుందని పేర్కొన్నారు. ఇది విభిన్న సంస్కృతులు మరియు సంప్రదాయాలలో విస్తృతమైన రూపాలు మరియు అంశాలను కలిగి ఉంటుందని,పిల్లలలో బాషా పట్ల ఆసక్తి, చదువు పట్ల ఆకర్షణ ఏర్పడేటట్లు చేయడంలో బాల గేయాలు ఎంతో ప్రముఖ పాత్ర పోషిస్తాయనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పవచ్చు అని వారు పేర్కొన్నారు. దురదృష్టం ఏవిటంటే రోజు రోజుకీ ఉనికి కోల్పోతున్న తెలుగు భాష దయనీయ పరిస్థితికి ఒకరకంగా ప్రభుత్వం, ఇంకొరకంగా తల్లిదండ్రులు కారణం అని, ఇటువంటి పరిస్థితులలో ఎన్నో కష్టనష్టాలకోర్చి రచయితలు చక్కటి పుస్తకాలను మన ముందుకు తెస్తున్నారని, వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా ఉందని ఆ దిశగా ఇప్పటికైనా అడుగులు పడతాయని ఆశిస్తున్నామని, చక్కటి బాలగేయాల పుస్తకం అందుబాటులోకి తెస్తున్న రచయిత వేణుగోపాల్ ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అభిలషించారు.




ఆధునిక విజ్ఞాన విషయాలను, సైన్స్ పదాలను అతి సరళంగా, ఆసక్తికరంగా రాయడం వల్ల పిల్లలకు అవి మరింత చేరువ అవుతాయి. అర్థం కాని మాటలు, జనావాసాలలో లేని పదాల కంటే తేలిక పదాలతో వ్రాసిన బాల సాహిత్యం ఖచ్చితంగా చదువరుల మెప్పు పొందుతుందని, కాళంరాజు వేణుగోపాల్ రచించిన బొండు మల్లెలు ఆ కోవలోకే వస్తుందని ఆశిస్తున్నానని కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయిన డీ ఆర్ డీ ఓ చైర్మన్ సతీష్ రెడ్డి పేర్కొన్నారు. బాలల కోసం తయారు చేసిన పుస్తకాన్ని తయారు చేసిన రచయిత వేణుగోపాల్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నేత తులసీ రెడ్డి, సినీ పాటల రచయిత భువన చంద్ర, తెలంగాణ సాంస్కృతిక కమిటీ అధ్యక్షులు, జానపద గేయ రచయిత గోరటి వెంకన్న, విశ్రాంత హైకోర్ట్ న్యాయమూర్తి దుర్గా ప్రసాద్, రెండు తెలుగు రాష్ట్రాల నుండి మరియు కర్ణాటక,తమిళనాడు నుండి రెండు వేలకు మందికి పైగా కవులు రచయితలు,తెలుగు బాషాభిమానులు పాల్గొన్నారు.చక్కటి వేదికపై తన బాల గేయాల పుస్తకం బొండు మల్లెలు ఆవిష్కరించడం శుభ పరిణామమని బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్ రెడ్డి , సాధన డిగ్రీ కాలేజీ ప్రాచార్యులు డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ శాస్త్రి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తంగిరాల నాగ జగన్నాద్,మరియు బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేసి రచయిత వేణుగోపాల్ ని అభినందించారు..డిఆర్డీఓ చైర్మన్ సతీష్ రెడ్డి, ఆ కాసేపట్లోనే ఒకసారి అలా పుస్తకం తిరగేసి ప్రత్యేకంగా రచయితను దగ్గరకు పిలిపించుకుని ఏం చేస్తుంటారు మీరు అని అడగడం, గణిత ఉపాధ్యాయుడని చెబితే ఆశ్చర్యపోయి, ప్రత్యేకంగా అభినందించడం మర్చిపోలేని అనుభవం అని పుస్తక రచయిత కాళంరాజు వేణుగోపాల్ అన్నారు.





# నేటి నుంచి విష్ణు సహస్ర నామ పారాయణం

అగ్ని న్యూస్, మార్కాపురం (డిసెంబర్ 30) :

ధనుర్మాసం సందర్భముగా పట్టణం లోని నెహ్రూ బజార్ లో ఉన్న శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం నందు
మంగళ వారం నుండి జనవరి 11 వ తేదీ శనివారం వరకు భక్తుల చే సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం
నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ కార్యదర్శి గోపాలుని హరిహర రావు తెలిపారు. జనవరి 11 వ తేదీన లక్ష్మీ నారాయ
ణ హోమం, అన్న దాన కార్యక్రమం కలదని అన్నారు. ఈ 11 రోజులు విష్ణు సహస్ర నామ పారాయణం చేసిన వా
రిలో అత్యధికముగా పారాయణం చేసిన మొదటి ముగ్గురికి, పాల్గొన్న వారిలో డిప్ తీసి, డిప్ లో వచ్చిన ముగ్గురికి వె
ుత్తము 6 మందికి వెండి కాయిన్స్ బహుమతి గా ఇవ్వబడునని తెలిపారు. భక్తులు ఈ సదవకాశం ఉపయోగించుకో
ని భగవంతుని అనుగ్రహం పొందాలని కోరారు. కార్యక్రమం ను మందిర అధ్యక్షులు పేరం సత్యనారాయణ, కోశాధి
కారి నాగరాజు, ఉపాధ్యక్షులు రామడుగు నాగ గోపి, కమిటీ సభ్యులు, మహిళా సంఘ సభ్యులు పర్యవేక్షణ చేస్తారని
ఆయన చెప్పారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)